క్లుప్తంగా

శ్రీవారి సేవలో రాష్ట్ర మంత్రులు



మంత్రులు కొట్టు సత్యన్నారాయణ, వనితలకు స్వామివారి జ్ఞాపికలను అందజేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని డిప్యుటీ సీఎం, రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత బుధవారం ఉదయం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన వారికి ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు వారికి శ్రీవారి శేషవస్త్రాలను కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఆ తర్వాత ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు చినవెంకన్న జ్ఞాపికలను, ప్రసాదాలను అందజేశారు.

ముప్పిడి రాముకు పురస్కారం



తెలంగాణ గవర్నర్ చేతులమీదుగా బంగారు పతకం అందుకుంటున్న ముప్పిడి రాము

జంగారెడ్డిగూడెం: తెలంగాణ గవర్నర్ తమిళ సాయి సౌందర రాజన్ చేతుల మీదుగా జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముప్పిడి రాంబాబు పీహెచ్‌డీ పట్టా, గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హస్తకళలపై డాక్టోరల్ రీసెర్చ్ డిగ్రీకి ఈ గోల్డ్ మెడల్ అవార్డును అందుకున్నారు. బుధవారం హైదరాబాదు రవీంద్రభారతిలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీని అందుకున్నట్లు ముప్పిడి రాము చెప్పారు.

ఎయిడ్స్‌పై అవగాహన



వీధి నాటకం ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పోలవరం రూరల్: మండలంలోని ఎల్ఎన్‌డీపేట అంగన్‌వాడీ, పాఠశాలల వద్ద ఎయిడ్స్ నివారణపై కళాకారులు వీధి నాటకం నిర్వహించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ఎయిడ్స్ నివారణ, నిర్మూలనకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏలూరుకు చెందిన కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులు బుధవారం ప్రచారం చేశారు.

ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



డ్వామా పీడీకి వినతిపత్రం సమర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కొయ్యలగూడెం: న్యాయపరమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు బుధవారం ఏలూరులో డ్వామా పీడీ ఏ రాముకి వినతిపత్రం సమర్పించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ , బీఎఫ్‌టీ, జేఈలకు గ్రేడు అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగా 23 శాతం పీఆర్‌సీ అమలు చేయాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు ఏ వెంకటరమణ, ఎస్ పుష్పరాజ్, వై నరేష్ మండల, క్లస్టర్ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పాలన



సీసీ డ్రైయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎలీజా

జంగారెడ్డిగూడెం రూరల్: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పరిపాలన చేస్తుందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని లక్కవరంలో రూ.10 లక్షల నిధులతో సీసీ డ్రైయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే ఎలీజా శంకుస్థాపన చేశారు. ముందుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే ఎలీజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెల్లా వెంకట రమణ, ఎంపీపీ కొదమ జ్యోతి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ గురునాథరెడ్డి, పార్టీ నాయకులు వందనపు సూర్యప్రకాశరావు, పండు జగదీశ్ పాల్గొన్నారు.

అన్నదాత రుణం తీర్చుకోలేనిది

- పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- రైతు భరోసా చెక్కుల పంపిణీ





ఏఎంసీ యార్డులో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన రైతులు, వైఎస్సార్ రైతు భరోసా నమూనా చెక్కును రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు ప్రజాప్రతినిధులు

కొయ్యలగూడెం: అమ్మ రుణం.. అన్నదాత రుణం.. ఎవరూ తీర్చుకోలేనివని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. బుధవారం కొయ్యలగూడెంలోని జంగారెడ్డిగూడెం రోడ్ ఏఎంసీ యార్డ్ ప్రాంగణంలో ఏడీఏ పి.బుజ్జిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పోలవరం నియోజకవర్గ వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో రైతులు పడిన కష్టనష్టాలు వర్ణనాతీతం అని, వైఎస్సార్ పాలన ప్రారంభమైన పిదపనే రైతన్నలకు స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. ఆయన అకాల మరణంతో మళ్లీ దశాబ్దం పాటు చీకటి జీవితాలలో మగ్గిన రైతులకు ముఖ్యమంత్రిగా యువనేత జగన్ రాక సూర్యోదయంలా భాసిలిందన్నారు. దేశానికే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన ఆదర్శనీయంగా మారిందని దీనికి నిదర్శనంగా ఆయా రాష్ట్రాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను అధ్యయనం చేయడానికి తరచూ వస్తూనే ఉన్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతులకు దేవాలయాలతో సమానం అని రైతుల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం అగ్ర పీఠం వేసిందన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ మెట్ట ప్రాంత అభివృద్ధిలో వర్జీనియా పొగాకు ప్రముఖ స్థానం ఉందన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో మార్క్‌ఫెడ్‌ను ప్రవేశపెట్టి కిలో పొగాకు 250 రూపాయల రికార్డు ధరకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేయగలిగింది అన్నారు.

రైతుల ఆత్మహత్యలు ఆగింది వైఎస్ పాలనలోనే..

వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే సతీమణి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఒకనాడు ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు కొనసాగాయని.. వాటిని అడ్డుకట్ట వేయగలిగింది మహానేత, యువనేతల పాలనలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్, సున్నా వడ్డీ పంట రుణాలులకి సంబంధించి 5,645 మంది రైతులకు రూ. 1,50,42,00,0 చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా రైతు భరోసా సీఎం కిసాన్ ద్వారా 42,510 మంది రైతులకు రూ.8,57,67000 లబ్ధిదారుల అకౌంట్లో జమ చేశారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి, ఏవో చెన్నకేశవులు, వైస్ ఎంపీపీ మట్ట వనజలక్ష్మి, సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు జిల్లా కమిటీ మెంబర్ పోతన తాతారావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆరేటి సత్యనారాయణ, ఎస్‌కే బాజీ, వైఎస్సార్ సీపీ రైతువిభాగం అధ్యక్షుడు ధూళిపూడి బాబురావు, సర్పంచుల ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏలేటి చిన్న తుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

పది ఎకరాలు సాగు చేస్తున్నా



వ్యవసాయాన్ని వదులుకుంటున్న తరుణంలో వైఎస్సార్ పాలన ప్రారంభమైన తరువాత వైఎస్సార్ రైతు భరోసా ద్వారా మళ్లీ పుంజుకోగలిగాను. సాలీనా కౌలు వ్యవసాయంతో పది ఎకరాలు సాగు చేస్తున్నా – తిర్నాటి వెంకట్రావు రైతు, అంకాలగూడెం

పంటను గిట్టుబాటు ధరకు విక్రయిస్తున్నా



సున్నా వడ్డీ పంట రుణాలు, వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాల వలన లబ్ధి చేకూరిన నగదుతో సొంతంగా రెండు ఎకరాలు సాగు చేయగలుగుతున్నా. పండిన పంటను గిట్టుబాటు ధరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయిస్తున్నాను.

– ఏరుకొండ సత్యవతి కన్నాపురం

నకిలీ ఎరువుల బాధ లేదు



గతంలో వ్యవసాయం చేసే సమయంలో దళారుల వల్ల చాలా మోసపోయాను. రైతు భరోసా కేంద్రం గురించి తెలుసుకొని అక్కడకు వెళ్లి పండిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకుంటున్నాను. అంతేకాకుండా నాణ్యత కలిగిన విత్తనాలను తీసుకోగలుగుతున్నాను. నకిలీ ఎరువుల బాధ లేకుండా సాగు చేయగలుగుతున్నాను.

– చిడిపి పెద వెంకన్న, బోడీగూడెం

ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి



షాదీఖానాలో మొక్కలు నాటుతున్న ఎంపీ శ్రీధర్‌బాబు, కె విజయరాజు, ముస్లిం నాయకులు

చింతలపూడి: ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు తెలిపారు. స్థానిక షాదీఖానాలో బుధవారం అంజుమన్ మహాఫిజుల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఎంపీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన ఖబరస్తాన్ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం శ్మశాన వాటికకు ఎంపీ నిధులను కేటాయించడంపై ముస్లిం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా షాదీఖానాలో భోజనశాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎంపీ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీం(బాబు), కార్యదర్శి ఎండీ జిలాని, ముస్లిం నాయకులు ఎండీ అక్బర్‌ఆలీ, ఎస్‌కే ఆజాద్, హాజీ, నియోజకవర్గ సమన్వయకర్త కె.విజయరాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ జె జానకిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ బాబు, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ డా రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్ సీవీ రామన్‌కు ఘన నివాళి



రావికంపాడులో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు కలపర్తి చిన్న పల్లాలు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ భౌతిక శాస్త్రంలో విశేషమైన కృషి చేశారని పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణకు నాంది పలికిన గొప్ప శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ అని, ఆయన్ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కెమిస్ట్రీ విభాగం అధ్యాపకురాలు ఎం.ఉషారాణి సైన్స్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.ఎన్.ప్రసాద్ బాబు సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సైన్స్ అధ్యాపకులు నేషనల్ సైన్స్‌డే క్విజ్‌ని ప్రిన్సిపాల్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టి.నరసాపురం: జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహణ ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకత బయటపడుతుందని ఎంఈవో టి.రామ్మూర్తి అన్నారు. బండివారిగూడెం ఎంపీయూపీ స్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి



వెంకటకృష్ణాపురంలో పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న మంత్రి వనిత

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ గెలుపునకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి, ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత అన్నారు. మండలంలోని వెంకటకృష్ణాపురంలో పార్టీ నేత ఘంటా విఘ్నేశ్వరరావు నివాస గృహాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆమె మాట్లాడారు. ఎన్నికలకు మరి కొద్ది రోజులు మాత్రమే సమయం ఉందన్నారు. పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు అడుగులు వేయాలని సూచించారు. విభేదాలు, అలకలను పక్కనబెట్టి సమన్వయంతో అంతా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిపై బురదచిమ్మేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలని, లేకుంటే ఎదురయ్యే కష్ట నష్టాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేసే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, యలమర్తి గాంధి, యలమర్తి భాస్కర చౌదరి, జేసీఎస్ కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మానుకొండ సుబ్బారావు, గుర్రాల లక్ష్మణ్, దాసరి రాంబాబు, డి.రాంబాబు, కె.సురేష్, నేతల పండు, టి.రాము, కె.తరుణ్, ఘంటా శ్రీను, బాలం వెంకటేశ్వరరావు, దాసరి ఏసురత్నం తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి



వెంకటాద్రిగూడెంలో సచివాలయం ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, చిత్రంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విజయరాజు

చింతలపూడి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజారీతో గెలిపించాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. మండలంలోని వెంకటాపురం, వెంకటాద్రిగూడెం, గణిజర్ల గ్రామాల్లో సచివాలయాలను, ఆర్‌బీకే సెంటర్‌లను, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను బుధవారం ఆయన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కె విజయరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ మీ ఇంట్లో మేలు జరిగితేనే నాకు ఓట్లు వేయండి లేకపోతే వద్దు అని చెప్పే ధైర్యం ఉన్న నాయకుణ్ణి దేశంలో ఇంత వరకు చూడలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిజాయితీ ఈ ఒక్క మాటతో ప్రజలు గ్రహించారని అన్నారు. వచ్చేది జగన్ ప్రభుత్వమేనన్నారు. ప్రతి కార్యకర్త ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలని పిలుపునిచ్చారు. పేదలకు న్యాయం చేయడానికి జగన్ ఎంత కష్టమైనా భరిస్తారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ఐదేళ్ల పని చేయడం తనకు గర్వంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్లకు కట్టినట్లు ఈరోజు కనిపిస్తున్నాయని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వార అవినీతికి తావు లేని పరిపాలన చేస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు మళ్లీ సీఎం కావాలి అనేది ప్రజలే చెబుతారని అన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.విజయరాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమం కోసం రాష్ట్రంలో రూ.2.50 లక్షల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని, రాష్ట్రానికి మళ్లీ జగన్నే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు సాయిల స్వాతి, సర్పంచ్‌లు చేపూరి సాయికుమారి, ఆర్‌వీ రామారావు, బి వెంకట్రావు, చేపూరి ఖాదర్‌బాబు, సొసైటీ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు చింతలపూడి పట్టణంలో కొప్పుల వెలమపేటలో రూ.8.50 లక్షలతో నిర్మించిన పైప్‌లైన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా మోడల్ కాలనీలో నిర్మించిన వంతెనను ప్రారంభోత్సవం చేశారు.

దేవతామూర్తులకు గ్రామోత్సవం



గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

టి.నరసాపురం: స్థానిక అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా ధ్వజస్తంభాలకు జలాధివాసం, క్షీరాధివాసం, ధాన్యాది వాసం, పుష్పాదివాసాలు నిర్వహించారు. మూలమూర్తులకు హోమం నిర్వహించి విగ్రహాలను ట్రాక్టర్‌పై పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఏకశిల ధ్వజస్తంభాన్ని గురువారం ఉదయం 9.58 గంటలకు ప్రతిష్ఠించనున్నారు.

యువత సంఘటితంగా అభివృద్ధి చెందాలి



కొయ్యలగూడెంలో బ్రిక్స్ ఇండస్ట్రీ యూనిట్ ప్రారంభిస్తున్న తెల్లం రాజ్యలక్ష్మి

కొయ్యలగూడెం: నిరుద్యోగ నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత సంఘటితంగా అభివృద్ధి చెందాలని వైఎస్సార్ సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి బుధవారం పేర్కొన్నారు. కొయ్యలగూడెంలోని కొవ్వూరు రోడ్‌లో పలువురు యువకులు సంఘటితంగా ఏర్పాటు చేసుకున్న బ్రిక్స్ ఇండస్ట్రీని ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో కలిసి ఆమె ప్రారంభించారు. (పీఎంఈజీపీ) ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా సుమారు రూ.10 లక్షల వ్యయంతో యూనిట్‌ను నెలకొల్పినట్లు మారిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, సచివాలయాల మండల కోఆర్డినేటర్ నూకల రాము, ఎంపీటీసీ గంటసాల సీనమ్మ, ఏలేటి భాస్కర్, జినిగి కిషోర్, టి.వాసు, చిటికెన నాగార్జున, కొనకళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.


ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి

జంగారెడ్డిగూడెం: ప్రజల ఆరోగ్య పరిరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యమని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణంలోని ఛత్రపతి శివాజీ డిగ్రీ కళాశాలందు 8వ సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజలు ఆరోగ్యపరంగా, ఆర్థికంగా ఎదిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ పట్టణాధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య, వైస్‌చైర్మన్ వీరాంజనేయులు, కౌన్సిలర్‌లు దొంతు మాధవ, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, రాపోలు భావనరుషి, పార్టీ జిల్లా వైద్యవిభాగం కార్యదర్శి కఠారి సీతారాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్ల దినోత్సవం



కొయ్యలగూడెం గణేష్ సెంటర్లో టైలర్స్‌డే నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: దయనీయంగా మారిన దర్జీల బతుకులు మళ్లీ వికసిస్తున్నాయంటే, అందుకు కారణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని గణపతి రామ విలియం హో టైలర్స్ అసోసియేషన్ పేర్కొంది. బుధవారం టైలర్స్ డేను గణేష్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమెషీన్ సృష్టికర్త విలియం హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం అందజేస్తున్న రూ.పది వేలు టైలర్ల జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో టైలర్ల సంఘం నిర్వహించిన పాత్ర గురించి అధ్యక్ష కార్యదర్శులు తాడిగడప ఆంజనేయరాజు, సంకు కృష్ణ వివరించారు. సీనియర్ టైలర్లను సత్కరించారు. అనంతరం ప్రధాన సెంటర్లలో ర్యాలీ, మానవహారం నిర్మించారు.

చింతలపూడిలో..

చింతలపూడి: చేదోడు కార్యక్రమం ద్వారా టైలర్ల కుటుంబాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదరణను మర్చిపోలేమని ఆదర్శ టైలర్ల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. టైలర్స్ డే సందర్భంగా బుధవారం చింతలపూడి పట్టణంలో టైలర్లు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. తొలుత కుట్టుమెషీన్ సృష్టికర్త విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కామవరపుకోట: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, వీరభద్ర టైలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ టైలర్లను శాలువాలతో సత్కరించి, నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సాయన్న కనకరాజు, టైలర్స్ యూనియన్ సభ్యులు నోముల రాంబాబు, రబ్బా కనకరాజు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో టైలర్స్‌డే ను దర్జీలు ఘనంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా టైలర్స్ అధ్యక్షుడు బుస బాల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జీడికంటి రామారావు, కౌన్సిలర్ మాధవరావు, టైలర్లు పాల్గొన్నారు